మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చిట్యాల, జనవరి 2 : శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డికి పలువురు నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్ నుంచి నల్లగొండకు వెళ్తూ చిట్యాలలోని పాలశీతలీకరణ కేంద్రం అతిథి గృహంలో మంగళవారం కొద్ది సేపు ఆగారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు సుఖేందర్‌రెడ్డిని శాలువాతో సన్మానించి నూతన శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ ఎంపీటీసీ గుండెబోయిన సైదులు, పోలగోని స్వామి, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, మండల, పట్టణాధ్యక్షులు తేరటుపల్లి హన్మంతు, వాస విద్యాసాగర్, బీఆర్ఎస్ నాయకుడు పల్లపు బుద్దుడు, కనకదుర్గ ఆలయం చైర్మన్ శీలా సత్యనారాయణ, పాకాల దినేశ్, ముద్దసాని రమణారెడ్డి, బూరుగు కృష్ణయ్య, మేకల భిక్షం ఉన్నారు.

ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డికి శుభాకాంక్షలు

నార్కట్‌పల్లి, జనవరి 2: మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డిని జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

విద్యార్థుల్లో సృజనాత్మకతను గుర్తించేందుకే సైన్స్ ఫెయిర్

- ఎస్టీ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ కె.లక్ష్మయ్య

సైన్స్‌ఫెయిర్‌లో ఎగ్జిబిట్స్ ప్రదర్శిస్తున్న విద్యార్థులు

మిర్యాలగూడ రూరల్, జనవరి2 : మండలం పరిధిలోని అవంతీపురం గిరిజన గురుకుల పాఠశాలలో మంగళవారం ఉమ్మడి నల్లగొండ ఎస్టీ గురుకుల పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. సుమారు 700 మంది విద్యార్థులు దీనికి హాజరయ్యారు. వివిధ ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. సైన్స్ ఫెయిర్‌ను ఎస్టీ గురుకుల పాఠశాలల రీజినల్ కోఆర్డినేటర్ కె.లక్ష్మయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్

టీఎస్‌యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున సంఘం జిల్లా కార్యదర్శి, మండల అధ్యక్ష, కార్యదర్శులు

గుడిపల్లి, జనవరి 2 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వై.శ్రీనివాస్, గుడిపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం ఎ.ప్రభుదాస్ డిమాండ్ చేశారు. గుడిపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు వెంకటయ్య, జైపాల్, ఉపాధ్యాయులు జీవన్‌కుమార్, వెంకటేశ్వర్లు, సీహెచ్.పద్మ, వెంకట్‌రెడ్డి, కళావతి, సుగుణ, సీఆర్‌పీ కరుణ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్యుయిట్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పరిటాల బ్రాంచి, A.P. మేనేజర్ గారి నుండి సూచనలు పొంది సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా!
నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణ నివాసులైన శ్రీ ఉప్పులపాటి గోపాలకృష్ణ, తండ్రి సూర్యనారాయణ, నివాసం: మిర్యాలగూడ గారు ఋణ నిమిత్తం ఆశ్రయించి ఈ క్రింద తెలిపిన షెడ్యూల్‌లోని ఖాళీ స్థలాన్ని తాకట్టు పెట్టదలచినారు, షెడ్యూల్‌లోని ఖాళీ స్థలాన్ని శ్రీ ఉప్పులపాటి గోపాలకృష్ణగారు రిజిష్టర్ దస్తావేజు నం. 5482/2011 ద్వారా శ్రీమతి నీలా పద్మ, భర్త: పాపారావు, నివాసం: మిర్యాలగూడ గారి నుండి ఖరీదు చేయగా, సదరు స్థలాన్ని శ్రీమతి నీలా పద్మ గారు రిజిష్టర్ దస్తావేజు నం. 2434/2011 ద్వారా శ్రీ మంచిరాజు లక్ష్మీనర్సింహస్వామరావు గారు, తండ్రి రాంకిషన్‌రావు, నివాసం నల్లగొండ గారి నుండి ఖరీదు చేయగా, సదరు శ్రీమంచిరాజు లక్ష్మీనర్సింహస్వామరావు గారు రిజిష్టర్ దస్తావేజు నం. 1136/1995 ద్వారా భూమి పట్టేదారులైన 1) శ్రీ జానపాటి వెంకయ్య, తండ్రి రామయ్య మరియు 2) శ్రీ జానపాటి మురళి, తండ్రి వెంకయ్య, ఇరువురి నివాసం మిర్యాలగూడ గార్ల నుండి ఖరీదు చేయగా వారి తరఫున రిజిష్టర్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నం. 12/1995 యొక్క అధికారాన్ని పురస్కరించుకొని శ్రీ టి. వెంకటప్రారావు మరియు శ్రీ యన్. జనార్దన శర్మగారు దాఖలు పరచినారని తెలియజేయుచున్నారు. కానీ ఒరిజినల్ దస్తావేజులు నం. 1136/1995 మరియు 12/1995 ఎక్కడో పోయినవని, సదరు దస్తావేజులను ఎక్కడా తాకట్టు పెట్టలేదని తెలియజేయుచున్నారు. సదరు దస్తావేజులన్నియూ సబ్ రిజిస్ట్రార్, మిర్యాలగూడ కార్యాలయమునకు చెందినవి. అన్ని పత్రములు పరిశీలించిన పిమ్మట ఇట్టి ఆస్తిని తాకట్టు పెట్టుకొని ఋణము మంజూరు చేయుటకు నా క్లయింటు సిద్ధపడినారు. కావున ఇట్టి తాకట్టు వ్యవహారము పట్ల ఎవరికైనను అభ్యంతరములు ఉన్న యెడల అట్టి అభ్యంతరములను వ్రాతపూర్వకముగా తగు ఆధారములతో సహా ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 10 రోజులలో నాకు గాని, నా క్లయింటు గాని తెలుపుకొనగలరు. లేని యెడల ఎవరికీ ఎట్టి అభ్యంతరములు లేవని నా క్లయింటు గ్రహించి సదరు లావాదేవీని నిర్వహించెదరు. తదుపరి దాఖలు చేయు ఎట్టి అభ్యంతరములు నా క్లయింటును బాధ్యుని చేయజాలవు. షెడ్యూలు: నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణములోని బైపాస్ రోడ్ ఫేసింగ్‌లోని సర్వే నం. 639/ఆ6లో ప్లాట్ నంబరు 25లోని 240 చదరపు గజముల ఖాళీ స్థలం. ఇట్టి స్థలానికి హద్దులు : తూర్పు: నీలా పాపారావు ప్లాట్ నం. 20, పడమర: 33 అడుగుల రోడ్డు, ఉత్తరం: ఇసుకపల్లి చరలక్ష్మి ప్లాట్ నం. 22, దక్షిణం: అద్దంకి - నార్కట్‌పల్లి బైపాస్ రోడ్డు.
ఇట్లు: సి.హెచ్.శ్రీదేవి, న్యాయవాది,
కోదాడ, తేది: 02.01.2024 కోదాడ సూర్యాపేట్ జిల్లా

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

మహిళలకు బహుమతులు అందిస్తున్న క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ రాయపూడి భవాని

మిర్యాలగూడటౌన్, జనవరి 2: మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని వాసవీ, వనిత, కుసుమాంబ క్లబ్ రీజియన్ చైర్‌పర్సన్ రాయపూడి భవాని అన్నారు. పట్టణంలోని బోటింగ్ పార్కులో మంగళవారం జరిగిన క్లబ్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం క్లబ్ సభ్యులకు వివిధ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో తిరునగరు పద్మ, భోనగిరి లావణ్య, గుండా లక్ష్మి, కొప్పోలు రమాదేవి, గంధం లీలారాణి, తల్లం పుష్ప, ఇందిర, పద్మ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319403-All

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | నార్కట్‌పల్లి: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుకట్ల: 9182777638

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్, జనవరి 2 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి, చౌడంపల్లి, చిట్యాల మండలంవట్టిమర్తి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలనలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమాల్లో నియోజకవర్గ స్పెషల్ అధికారి కోటేశ్వరరావు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, కమిషనర్ రాందుర్గారెడ్డి, ఎంపీపీలు బచ్చులపల్లి శ్రీదేవి, జెల్లా ముత్తి లింగయ్య, తాసీల్దార్లు స్వప్న, గుగులోతు ప్రసాద్ నా యక్, పద్మ, లాల్‌బహుదూర్, ఎంపీడీఓ దీన్ దయాళ్, పోరెళ్ల సునీత, లాజర్, యాదగిరి, జలందర్, ఎంపీఓ మహ్మద్ అథర్ పర్వేజ్, వైస్ ఎంపీపీ గడుసు కోటిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రత్యేకాధికారులు రావుల విద్యాసాగర్ పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

నియోజకవర్గంలోని కట్టంగూర్ మండలం మునుకుంట్ల, పరడ, బొల్లెపల్లి, నార్కట్‌పల్లి మండలం ఏడవెల్లి, బెండలపహాడ్, చౌడంపల్లి, నార్కట్‌పల్లి, నెమ్మాని, నకిరేకల్ మండలం చందంపల్లి, గొల్లగూడెం, నెల్లిబండ, కేతేపల్లి మండలం చెరుకుపల్లి, గుడివాడ, చిట్యాల మండలం తాళ్లవెల్లెంల వట్టిమర్తి గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు.

పార్టీల కతీతంగా పథకాల అందజేత

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

మిర్యాలగూడ : మిర్యాలగూడ నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా పేద ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి, దామరచర్ల మండలం దిలావర్‌పూర్, వేములపల్లి మండలం మొల్కపట్నం జరిగిన గ్రామ సభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీలు నందిని, సునీత, ఎంపీడీఓలు జ్యోతిలక్ష్మి, జానయ్య, కృష్ణమూర్తి, తాసీల్దార్లు హరిబాబు, శంకర్‌నాయక్, సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటమ్మ పాల్గొన్నారు.

గ్రామ సభల పరిశీలన

దేవరకొండ /కొండమల్లేపల్లి : దేవరకొండ పట్టణంలోని 15వ వార్డు, కొండమల్లేపల్లి మండలంలోని దేవరోనితండా, చిన్నఅడిశర్లపల్లి గ్రామాల్లో గ్రామ సభలను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ తనిఖీ చేశారు. అనంతరం దేవరోనితండా గ్రామంలో మిర్చి సాగును పరిశీలించారు. కారంపొడి తయారు చేసే పరిశ్రమను స్థాపించేందుకు ఎవరైనా ముందుకు వస్తే రూ.2 కోట్ల వరకు వడ్డీలేని రుణం అందజేస్తామన్నారు. ఆయన వెంట దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, తాసీల్దార్ దివ్వారెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ నియోజకవర్గంలో..

హాలియా : నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా, నంది కొండ మున్సిపాలిటీతో పాటు ఆరు మండలాల్లో మంగళవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించిన అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనుముల మండలం చింతగూడెం, పేరూరు, రామడుగు, త్రిపురారం మండలంలోని నీలాయిగూడెం, బాబుసాయిపేట, కంపాలపల్లి, వస్త్రంతండా, నిడమనూరు మండలంలోని ఊట్కూరు, వెంగన్నగూడెం, ముప్పారం, నిడమనూరు, గుర్రంపోడు మండలంలోని చామలేడు, బొల్లారం, నడికూడ, పల్లెపహాడ్, జిన్నాయిచింత తిరుమలగిరి సాగర్ మండలంలోని పెద్దబావితండా, గట్టుమీదితండా, తెట్టెకుంట, ధన్‌సింగ్‌తండా, ఎల్లాపురం తండా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో త్రిపురారం ఎంపీపీ అనుముల పాండమ్మశ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ భారతీభాస్కర్‌నాయక్, మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, తాసీల్దార్లు జయశ్రీ, గాజుల ప్రమీల, జంగాల కృష్ణయ్య, యాదగిరి, తౌఫిక్‌అహ్మద్, ఎంపీడీఓ గోళ్ల లక్ష్మి, అలువేలు మంగమ్మ, ప్రమోద్‌కుమార్, పల్లెబోయిన రామలింగయ్య, ఖాజాఅజ్గర్ అలీ, శ్రీపాద సుధాకర్, దుర్గాప్రసాద్, ఏపీఓలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మునుగోడు/ మర్రిగూడ : మునుగోడు మండలం గుండ్లోరిగూడెం, జమస్తాన్‌పల్లి, గంగోరిగూడెం, కిష్టాపురం, మర్రిగూడ మండలం వెంకెపల్లి,కమ్మగూడెం,లెంకలపల్లి,యరగండ్లపల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్, తాసీల్దార్ నరేందర్, ఏఓ శ్రీనువాస్‌గౌడ్, డీటీ నరేశ్, ఎంపీఓ సుమలత, మర్రిగూడలో ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్ రావు,తాసీల్దార్ బి.శ్రీనివాస్,డిప్యూటీ తాసీల్దార్ తారకారామన్, సూపరింటెండెంట్ యాకూబ్, ఏపీఎం హరి, ఏపీఓ వెంకటేశం పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండలంలోని అడ్లూర్, మనిమద్దె, అంబారిపేట గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన నిర్వహించారు. అడ్లూర్‌లో జడ్పీటీసీ ఎర్ర రణేలాయాదగిరి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

నార్కట్‌పల్లి : చౌడంపల్లిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నల్లగొండలో నాలుగో రోజు 13, 131 దరఖాస్తులు

మిర్యాలగూడ : యాద్గార్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నల్లగొండ :నల్లగొండ నియోజక వర్గంలో దరఖాస్తుల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. తొలి రోజు అంతంత మాత్రమే స్పందన కనిపించగా ఆ తర్వాత క్రమంగా వాటి సంఖ్య పెరుగుతుంది. తొలి మూడు రోజులు నియోజకవర్గంలో 10, 185 దరఖాస్తులు రాగా నాలుగో రోజు మంగళవారం 13,131దరఖాస్తులు వచ్చాయి. నల్లగొండ మున్సిపాలిటీలో 6,998 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు మొత్తంగా 23,404 దరఖాస్తులు అందాయి. కనగల్ మండలంలో 1,408, తిప్పర్తి మండలంలో 1,540 దరఖాస్తులు అందాయి. నల్లగొండ మండలంలో 3,185 దరఖాస్తులు వచ్చాయి. కాగా ఇప్పటి వరకు 36,892 దరఖాస్తులు అందనట్లు అధికారులు తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు నల్లగొండలోని పలు మండలాల్లో ఆర్డీఓ రవి పలు కేంద్రాల్లో ఈ దరఖాస్తులను పరిశీలింగా మున్సిపల్ కమిషనర్‌తో పాటు తాసీల్దార్లు, ఎంపీడీఓలు పలు కేంద్రాలను సందర్శించి దరఖాస్తు ప్రక్రియన పరిశీలించారు.

పలుచోట్ల దరఖాస్తుల కొరత

నిడమనూరు/దేవరకొండరూరల్ : ప్రజాపాలనలో భాగంగా అభయహస్తం గ్యారంటీ పథకాలకు దరఖాస్తుల కొరత ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం నిడమనూరు రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు ప్రజలు వెళ్లి దరఖాస్తులు కావాలని అడగగా.. అయిపోయాయని సిబ్బంది తెలుపడంతో వారు అవాక్కయ్యారు. సుమారు 3 వేల ధరఖాస్తులు పంపిణీ చేసినట్లు అధికారులు చెబుతున్నా చాలా మంది ప్రజలకు దరఖాస్తులు అందక వెనుదిరిగారు. దేవరకొండ మండలంలోని కొమ్మేపల్లి గ్రామంలో మంగళవారం దరఖాస్తులు స్వీకరించగా.. చాలా మంది ప్రజలు అక్కడికి వచ్చి తమకు దరఖాస్తులు అందలేదని అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామ పంచాయతీకి 430 దరఖాస్తులు అవసరమవగా.. 300 మాత్రమే రావడంతో కొరత ఏర్పడిందని సిబ్బంది తెలిపారు. గంట తర్వాత మండల కేంద్రం నుంచి దరఖాస్తులను తెప్పించి అందుబాటులో ఉంచామని పంచాయతీ సెక్రటరీ అనిత తెలిపారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

అయోధ్య రామ మందిర నిర్మాణానికి విరాళం అందజేస్తున్న పెద్దిబాలనర్సయ్యగౌడ్

మర్రిగూడ,జనవరి 2 : అయోధ్య రామ మందిరం నుంచి వచ్చిన అక్షింతలు మండలంలోని గ్రామాల్లో ఊరేగించారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో అర్చకుల వేదమంత్రోచ్చారణల నడుమ తలంబ్రాలను ఉంచిన కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ప్రధాన వీధుల్లో అక్షింతలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ అక్షింతలు అన్నీ గ్రామాలకు పంపిణీ చేశారు.ఇంటింటికి తిరుగుతూ తలంబ్రాలను పంపిణీ చేయనున్నట్లు రామ జన్మభూమి తీర్థ ట్రస్టు సభ్యులు వెల్లడించారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్, సర్పంచ్ నల్ల యాదయ్య,పొనుగోటి విజయరామారావు, చిలుకూరి కేశవులు,పిట్టల శ్రీనివాస్,రాపోలు యాదగిరి,పొనుగోటి దామోదర్, పగడాల రఘు, మిర్యాల చంద్రబోస్, గ్యార యాదగిరి, వెంకటంపేట శేఖర్, పగిళ్ల లింగస్వామి, రాజేందర్ నాయక్ పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిర నిర్మాణానికి విరాళం

కట్టంగూర్, జనవరి 2 : అయోధ్య రామ మందిర నిర్మాణానికి కట్టంగూర్‌కు చెందిన పెద్ది షాండేషన్ చైర్మన్ పెద్ది బాలనర్సయ్య గౌడ్ మంగళవారం విరాళం అందజేశారు. ఈ సందర్భంగా రూ.5వేల చెక్కును శ్రీసాయి మణికంఠ దేవాలయంలో కమిటీ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తి లింగయ్య, కోటారి సత్యనారాయణ శర్మ, మిట్టపల్లి శివ ఒంగూరి లక్ష్మయ్య, మండల వెంకన్న, పాదూరి వెంకట్‌రెడ్డి, పసల సైదులు, యర్కల మల్లేశ్, పోగుల నర్సింహ, వినోద్ పాల్గొన్నారు.

మునుకుంట్లలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

కట్టంగూర్ :మునుకుంట్లలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కట్టంగూర్, జనవరి 2 మండలంలోని మునుకుంట్ల గ్రామపరిధిలోని కుమ్మరిగూడెంలో రూ.4లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ జెల్లి ముత్తి లింగయ్య అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు అధిక ప్రాధాన్యమిస్తున్న తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పోరెళ్ల సునీత, సర్పంచ్ గడుసు అనితాసుధీర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, ఏపీఓ కడెం రాంమోహన్, నాయకులు పెద్ది సుక్కయ్య, గడుసు శంకర్‌రెడ్డి, రెడ్డిపల్లి సాగర్, ఎరుకు యాదగిరి, గట్టిగొర్ల సత్తయ్య, ఐతగోని నర్సింహ, మర్రి రాజు, గోశిక అంజన్‌కుమార్ పాల్గొన్నారు.

తోటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

మాట్లాడుతున్న కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

నల్లగొండ, జనవరి 2: సంప్రదాయ పంటలకు భిన్నంగా రైతులు పండ్లు, కూరగాయల సాగుపై దృష్టి సారించాలని ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం వ్యవసాయ, ఉద్యాన అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న పంటలను ప్రోత్సాహించాలని నాబార్డ్ , రైతు ఉత్పత్తి సంఘాలతో పంటల మార్కెటింగ్, ప్రాసెసింగ్ యూనిట్ స్థాపనకు వ్యవసాయ, ఉద్యాన, నాబార్డ్, అనుబంధ శాఖల అధికారులతో చర్చించి తగు ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని రైతులకు ఉపాధితో పాటు లాభాలు గడించేలా వ్యవసాయ, దాని అనుబంధ శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. సెరికల్చర్, ఫిషరీస్ శా ఖల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సమావేశంలో అధికారులు జిల్లాలో సాగుతున్న పంటలు వివరాలను కలెక్టర్ కు వివరించారు.సమావేశంలో డీఏఓ శ్రవణ్ కుమార్, హార్టికల్చర్ జేడీ సంగీతలక్ష్మి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, మత్స్యశాఖ అధికారి వెంకయ్య పాల్గొన్నారు.

పథకాలఅమలులో నిర్దిష్ట లక్ష్యంతో ఏర్పాటు చేసుకోవాలి

గ్రామీణ ప్రాంతాల్లో పథకాల అమల్లో నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోని ముందుకు సాగాలని ఇన్‌చార్జి కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు. మంగళవార కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజినీర్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కల్పనపై దృష్టి సారించి, యూనిట్లను నెల కొల్పేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్డీఓ కాళిందిని, డీపీఓ విష్ణువర్ధన్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఈ తిరుపతయ్య పాల్గొన్నారు.

సంతోషిమాత ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలూనాయక్

మాల్, జనవరి 2 : మాల్ పట్టణంలో సంతోషిమాత ఆలయ 11వ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో చింతపల్లి ఎంపీపీ భవానీపవన్‌కుమార్, స్థానిక సర్పంచ్ కొండూరు శ్రీదేవీ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాపాలన రసీదులపై అధికారుల సంతకాలు

నకిరేకల్ : లబ్ధిదారుడికి ఇచ్చిన రసీదుపై గెజిటెడ్ అధికారి సంతకం

నకిరేకల్, జనవరి 2 : డిసెంబర్ 30న 'ప్రజాపాలన రసీదులపై ఆశావర్కర్ల సంతకాలు' అనే శీర్షికతో నమస్తే తెలంగాణ దినపత్రికలో కథనం ప్రచురితమైన విషయం విదితమే. కథనానికి స్పందించిన అధికారులు నకిరేకల్ మండలంలో, మున్సిపాలిటీ వార్డులలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాలలో ప్రజాపాలన రశీదులపై గెజిటెడ్ అధికారులు సంతకం చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నారు. దీంతో ఆయా కార్యక్రమాలలోని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సంతకాలు పెట్టిస్తేనే మాకు ప్రభుత్వంపై నమ్మకం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

నకిరేకల్ : పాఠశాలలో విద్యార్థినితో పుస్తకం చదివిస్తున్న ఎంపీపీ

నెల్లిబండ పాఠశాలలో ఎంపీపీ తనిఖీ

నకిరేకల్, జనవరి 2 : మండలంలోని నెల్లిబండ ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవీ గంగాధర్‌రావు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం మధ్యాహ్నభోజనం అమలుతీరుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్న